## పాట – 2

పల్లవి : దేవా నీవు చేసిన ప్రతి ఉపకారముల్ కొరకై

నెనారాధించి స్తుతించెదా జీవితాకాల్మంత- ౨

||దేవా ||

1.పాపినైన నన్ను నీవు ప్రేమించినావయ్యా

ప్రతిపాపము న్నిండినన్ను విడిపించినావయ్యా - ౨

ఇది నీమేలే ఇది నీమేలే నీవుచేసిన ఉపకారమే - ౨

||దేవా ||

౨. కుటుంబముగా నేనూ నిన్ను సేవించే ఈధన్యత

ఈగొప్ప ధన్యతఅంతా నీవుచూపినదయచేతనే-౨

ఇది నీమేలే ఇది నీమేలే నీవుచేసిన ఉపకారమే-౨

||దేవా ||

3. నాకిచ్చిన గరభఫల్యూ ఇదినీప్రియ బహుమానమే

ఇమ్మానుయేలుగా నీవు ఇచ్చిన బహుమానమే - ౨

ఇది నీమేలే ఇది నీమేలే నీవుచేసిన ఉపకారమే -౨

||దేవా||

4.మాకొరకై ప్రార్ధించే కుటింబము నీవిచ్చిన ఆసియే

మామేలుకొరకై ప్రార్ధించేసంఘంమాకిచ్చినభాగ్యమే -౨

ఇది నీమేలే ఇది నీమేలే నీవు చేసిన ఉపకారమే -౨

||దేవా||

## పాట – 3

పల్లవి : కీర్తింతును స్తుతియింతును

యెహోవానారాధింతును (౨)

నేనిత్యము కీర్తింతును - జీవితాంతము

ఆరాధింతును (౨) ||కీర్తింతును ||

1 . గర్భవాసినైనది మొదలుకొని ప్రాపకుడవైతివి

గర్భమునుండి ఉధ్బవింపజేసిన దేవుడవు నీవే (౨)

తల్లి గర్భమున నేనుండగనే నన్నెరిగితివయ్య (౨)

నన్నెరిగితివయ్య నీవు - నన్నెరిగితివయ్య

||నే నిత్యము||

౨ . గతకాలములలో ప్రతికీడునుండి నను తప్పించితివి

గతకాలమంత నాకు నీడగా తోడైయుండితివి (౨)

గడచిన కాలం కంటిపాప వలెనే కాపాడితివయ్య (౨)

కాపాడితివయ్య నీవు - కాపాడితివయ్య

||నే నిత్యము||

3 . నూతన వత్సర దయాకిరీటము నాకు నొసగితివి (౨)

నా దినముల పరిమాణమును పొడగించిన దేవా (౨)

ఈ వత్సరమున నీ కార్యమును నూతన పరచుమయ్య(౨)

నూతన పరచుమయ్య నాలో నూతన పరచుమయ్య

||నే నిత్యము||

## పాట – 4

పల్లవి: కృతాజ్ఞత చెంల్లిచెద
నాప్రభూ యేసూనకై (౨)
దేవా స్తోత్రం దేవా స్తోత్రం (౨)

1. నాజీవితములో నివుచేసిన
నీ రక్షణ కార్యము బట్టి (౨)
నాకొరకు నీవు బలియైన
నీ బలియాగమంతటి బట్టి (౨)
నీ బలియాగమంతటి బట్టి (౨) ||దేవా||

౨. నీమందిరములో నాకిచ్చిన
నీ పరిశుద్దుల సహవాసముకై (౨)
నీమందిర సమృద్ధిచే నన్ను
తృప్తి పరచిన్నందులకై (౨)
నన్ను తృప్తి పరచిన్నందులకై (౨) ||దేవా||

3. నా జీవితములో నన్నాదరించే
నీ పరిశుద్ధ వాక్యానికై (౨)
నా జీవితయాత్రలో నెరవేర్చిన
నీవాగ్ధానములన్నీటికై (౨)
నీవాగ్ధానములన్నీటికై (౨) ||దేవా||

4. నీ సంకల్పమున నీ సేవకై
నీవు పిలిచిన పిలుపను బట్టి (౨)
నీజతపనివారిగ నీసేవలో
నీవిచ్చిన పనియంతటికై (౨)
నీవిచ్చిన పనియంతటికై (౨) ||దేవా||

5. నా కొరకై నీవు నిర్మించుచున్న
ఆ శాశ్వత రాజ్యానికై (౨)
ఆ నిత్యరాజములో నన్నుచేర్చను
రాబోవు చున్నందులకై (౨)
నీవు రాబోవు చున్నందులకై (౨) ||దేవా||

## పాట – 5

ఇమ్మానుయేలుగా నాకు తోడుండిన దేవా గడిచిన

కాలమంతా నను కాపాడుచుంటివయ్య

నిత్యము నిను నే ఆరాధింతును

నా జావితాంతము నిన్నే స్తుతింతును

నా స్తుతి కీర్తన నీకే నయ్య

1, పాపపు స్థితినుండి నను లేపితివి

క్రీస్తనే బండపై నను నిలిపితివి

గడిచిన కాలం కంటి పాపవలనే

ప్రతి క్షణమును కాపాడితివి- నిత్యము నిను నే

ఆరాధింతును - నాజీవితాంతము నిన్నే స్తుతింతును

౨. జీవిత యాత్రలో చక్కని త్రోవన నడికించుటకు

తోడైయుంటివి గడిచిన కాలం ని దుతలచే

ప్రతి స్థలమందు కాపాడితిరవి నిత్యము నిను నే

ఆరాధింతును నాజీవితాంతము నిన్నే స్తుతింతును

3. నా పాదమును  తొట్రిల్లనియ్యవు

నా కుడి ప్రక్కన నీడగా ఉంటివి

గడిచిన కాలం కునుకక నిద్రించక

ప్రతి కీడు నుండి కాపాడితివి

నిత్యము నిను నే ఆరాధింతును

నిత్యము నిను నే ఆరాధింతును

## పాట – 6

పల్లవి: స్తోత్రించి కీర్తించెదము హల్లెలూయ

స్తుతి - చెల్లించి యుల్లసింతము హల్లెలూయ

అనుపల్లవి: గడచిన కాలమెల్ల - కంటిపాపవలె

కాచెను ప్రభువు మమ్ము హల్లెలూయ — ప్రభున్

1. పాపమును బాపినాడు హల్లెలూయ - మన

శాపమును మాపినాడు హల్లెలూయ

కన్నతల్లివలెనె - కనికరించెను మమ్ము

యెన్నతరమా ప్రేమ హల్లెలూయ - ప్రభున్

౨. తల్లియైన మరచినను హల్లెలూయ - తాను

ఎన్నడైన మరచిపోడు హల్లెలూయ

ఎల్ల యీవుల నిచ్చి యుల్లాస మొసగును

కొల్లగ మనల కోరి హల్లెలూయ - ప్రభున్

3. శోధన కాలములందు హల్లెలూయ - మన

వేదన కాలములందు హల్లెలూయ

నాథుడు యేసు మన చెంతనుండ నిల

చింత లేమియు రావు హల్లెలూయ - ప్రభున్

4. ఘోర తుఫాను లెన్నెన్నో హల్లెలూయ - బహు

ఘోరముగ లేచినను హల్లెలూయ

దోనెయందున్న యేసు - దివ్యముగను లేచి

ధాటిగా వాటి నణచు హల్లెలూయ ప్రభున్

ఆయననుగూర్చి నూతనకీర్తన పాడుడి.కీర్తనలు 33:3

# ప్రత్యేక గీతములు

CELL NO: 8978924449

## పాట - 1

పల్లవి: నను చెక్కెను రూపించెను నా తల్లల గర్భములో (౨)

నను నిర్మించిన దేవుడవు నీవేయని

నను సృష్టించిన దేవుడవు నీవేయని

యెహోవా నిన్నే ఆరాధింతున్, పూజింతున్

స్తుతియించెదన్(౨).

1. జిగటమంటిగా నున్నా నాకు నీ చేతులు రూపునిచ్చెను.

తల్లిగర్భములో పిండమునైయుండగా నీ కన్నులు నను చూచెను (2)

నను కలుగజేసిన విధము చూడగా భయము ఆశ్చర్యమాయె

రహస్య స్థలము నందు విచిత్రముగా నిర్మించిన దేవుడ నీవే (2).

అందునుబట్టి కృతజ్ఞతా స్తుతులు నీకే చెల్లించుచున్నాను (2).

౨. నీదు మహిమ కొరకే నన్ను నిర్మించి నీ మహిమను కనుపరచితివి

తల్లి గర్భములో రూపింపక మునుపే నన్నెరిగి కోరుకొంటివి (2)

నను పుట్టించిన నే సంకల్పం నాయందు నెరవేర్చుము.

నా యెడల నీకున్న తలంపులు అవి ఎంతో ఉన్నతమైనవి (2)

అందునుబట్టి కృతజ్ఞతాస్తుతులు నీకే చెల్లించుచున్నాను. (2)